

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

సోమవారం 06, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## బీఆర్ఎస్‌లో తొలి

# వేటు పడింది..

## వైరా బీఆర్ఎస్‌లో సస్పెన్షన్ కలకలం

- పొంగులేటి వర్గీయులను సస్పెండ్ చేసిన పార్టీ అధిష్టానం
- మున్సిపల్ చైర్మన్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రైతుబంధు మండల కన్వీనర్ సహా మొత్తం 26 మందిపై వేటు
- కొణిజర్ల బీఆర్ఎస్ నేతలపై పార్టీ క్రమశిక్షణా చర్యలు




(వైరా/కొణిజర్ల-కెరటం న్యూస్):

కొణిజర్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు నాయకులను క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఆదివారం పార్టీ నుండి బహిష్కారం. ముఖ్య మంత్రి కేసీర్‌పై వ్యక్తిగతంగా దూషణలు చేయడమే కాకుండా, పార్టీ నియమావళికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలకు ఇతర కార్యక్రమాలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి అందుకు ఏర్పాటు చేసిన మీటింగ్ కు పార్టీ అనుమతి లేకుండా హాజరవుతుండడంతో విషయాన్ని నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ చర్యలకు విగాతం కలిగిస్తున్నందున వారి ప్రవర్తన తీవ్ర క్రమశిక్షణ రాహిత్య చర్యలుగా మిగతా 2లో..

## పోలీసులే లక్ష్యంగా

# మందుపాతర

- 20కిలోల మందుపాతర, ప్రెషర్ బాంబుల నిర్వీర్యం..
- ఆదివాసీలకు హాని తలపెడుతున్న మావోయిస్టులు
- విలేకరుల సమావేశంలో చర్ల సీఐ బీ.అశోక్

(చర్ల-కెరటం న్యూస్) :

చర్ల మండలంలోని బోదనెల్లి-ఏర్రబోరు గ్రామాల మధ్య గల రహదారిని చర్ల పోలీసులు స్పెషల్ పార్టీ సిబ్బంది సీఆర్పీఎఫ్ వన్ ఫార్టీ వన్ బిఎన్ సిబంది బీడీ టీమ్ సిబ్బంది కలిసి శనివారం సాధారణ తనిఖీ నిర్వహిస్తుండగా, పోలీసులే లక్ష్యంగా చేసుకుని నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఏర్పాటు చేసిన దాదాపు 20కిలోల మందు పాతరను, గుర్తించి నిర్వీర్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చర్ల సిఐ మిగతా 2లో..









# పరామర్శలు

# ఆశీర్వాదాలు..

## ఆలయాల్లో ఎంపీ నామ ప్రత్యేక పూజలు - వాడవాడలా ఘన స్వాగతం

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం జిల్లా ఖమ్మం, వైరా, కొణిజర్ల, మధిర, నేలకొండపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధిరలో శ్రీ మృత్యుంజయ స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరిగిన ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు పెద్ద ఎత్తున మిగతా 2లో..

# ఎస్సీ, బీసీ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే కందాల

- సమస్యలపై గోడు వినిపించిన కాలనీవాసులు
- తక్షణమే పురస్కరించాలంటూ డిమాండ్
-స్పందించిన ఎమ్మెల్యే, సమస్యల పరిష్కారంపై హామీ





(నేలకొండపల్లి-కెరటం న్యూస్) :

నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని ఎస్సీ బీసీ కాలనీని ఆదివారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సందర్శించారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే తమ కాలనీకి రావడంపై కాలనీవాసులు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రతిసారి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ, చనిపోయిన బాధిత కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం, ఇతర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకి పరిమితమ య్యే తమ ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు రావడం పట్ల అక్కడి ప్రజలు పలు రకాలుగా చర్చించుకోవ డానికి దారితీ సాయి, ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎమ్మెల్యే జనానికి మరింత చేరువేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగ మంటూ కొంతమంది చర్చించుకోవడం గమనార్హం, ఏది ఏమైనా తమ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని కాలనీవాసులు స్వాగతిస్తూ గత అనేక ఏళ్ళుగా కాలనీలో తాము ఎదుర్కొంటున్న సమస్యలపై తమ గోడు వినిపించారు. కాలనీ ఏర్పాటు నుండి నేటి వరకు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఉన్న మొత్తం 21 రహదారులలో కేవలం ఒక రహదారి మాత్రమే ఇటీవల సిసి రోడ్డుగా నిర్మాణం చేశారని అది కూడా నాసిరకంగా ఉండడంతో రహదారి పై నడవాలంటేనే వాహనాలపై వెళ్లాలంటేనే తీవ్ర అసౌక ర్యానికి గురవుతున్నమన్నారు. మిగిలిన 20 రహదా రులు సక్రమంగా లేకపోవడంతో పాటు సైడ్ డ్రేయిన్ నిర్మాణం చేయకపోవడం తో వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరి దోమలు, ఈగలకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. దీనివల్ల రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ నుండి విద్యుత్ అధికారులు లెవెన్ కె.వి విద్యుత్ వైర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తుండటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయంతో బిక్కు బిక్కు మంటూ రోజులు గడుపుతున్నామన్నారు. కాలనీకి దగ్గరలో స్మశాన వాటిక లేకపోవడంతో దహన సంస్కారాలకు సుదూర ప్రాంతానికి వెళ్లలేక అవస్థలు పడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి కాలనీలో తాము ఎదుర్కొంటున్న రహదారుల సమస్యలను పరిష్కరించాలని, 11 కెవి విద్యుత్తు లైను తొలగించాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, శిధిలావస్థకు చేరుకున్న అంగన్వాడీ భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. కాలనీవాసుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను పిలిచి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారిని ఆదేశించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందించేందుకే కృషి చేస్తున్నామన్నారు. నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిధుల నుండి పది కోట్ల రూపాయలతో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, తహసీల్దార్ ధార ప్రసాద్, ఎంపీడీవో కే జమలారెడ్డి, స్థానిక సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ



శీలం వెంకటలక్ష్మి, బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నంబూరి సత్యనారాయణ, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి, రాయపూడి శ్రీనివాసరావు, భాజ నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మృత్యుంజయ స్వామి దేవస్థానంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ నామ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు
- మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభం

(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

మధిర పట్టణంలోని వైరా నది ఒడ్డున ఉన్న మృత్యుంజయ స్వామి వారి (శివాలయం) దేవస్థానంలో ఆదివారం నాడు జరిగిన ధ్వజస్తంభ మరియు ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు, ఖమ్మం జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు దంపతులు పాల్గొని ప్రతిష్ట అనంతరం ఆలయంలో స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అలానే అక్కడ ఏర్పాటు చేసిన హెూమం వద్ద కూడా పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో వారి వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## వైరా రిజర్వాయర్‌ను బ్యాలెన్స్ చేసి మంచి నీళ్ళు రెగ్యులర్‌గా సరఫరా చేయాలి

### పది రోజులుగా మంచి నీళ్ళు రాక ప్రజల ఇబ్బందులు: సీపీఎం

(వైరా, కెరటం న్యూస్) :

గత పది రోజులుగా వైరా మున్సిపాలిటీ, వైరా మండలం లో ప్రజలకు త్రాగునీరు సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైరా రిజర్వాయర్ ను సాగర్ జలాల తో పూర్తిస్థాయిలో బ్యాలెన్స్ చేసి మంచి నీళ్ళు నిరంతరాయంగా సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం బృందం వైరా రిజర్వాయర్ పైన ఉన్న మిషన్ భగీరథ ను పరిశీలన చేసింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు సుంకర సుధాకర్ మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ పైన 12 మండలాల ప్రజలకు త్రాగునీరు అందించే మిషన్ భగీరథ ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వైరా రిజర్వాయర్ ను బ్యాలెన్స్ రిజర్వాయర్‌గా ప్రకటించింది అని సాగర్ జలాల తో పూర్తి స్థాయిలో నీటి మటం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో మంచి నీళ్ళు బోర్లు కూడా రిపేర్లు లేక ప్రజలు ఇంటి అవసరాలకు నీరు లభించడం లేదని అన్నారు, వైరా రిజర్వాయర్ లో నీరు నిల్వ సామర్థ్యం తక్కువ అయితే రబీ సీజన్లో వరి పంట సాగు నీరు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికారులు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు, ఎండలు తీవ్రత పెరిగే అవకాశం ఉందని మార్చి ఏప్రిల్,మే నెలలో త్రాగునీరు, సాగు నీరు సమస్యలు రాకుండా చూడాలని కోరారు, ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడారు ప్రత్యామ్నాయ మార్గం లో మంచి నీరు సరఫరా పునఃరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గుమ్మా నరసింహారావు, సీతరాములు , వడ్లమూడి మధు, రామారావు తదితరులు పాల్గొన్నారు



## గవర్నర్ కార్యాలయంలో ఆధారాలతో కూడిన వినతి పత్రం సమర్పణ

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

ఖమ్మం నగరంలోని న్యాయవాద దంపతులైన మోజస్ క్రిష్టఫర్ అనురాధ దంపతులపై అమానుషంగా జరిగిన భౌతిక దాడి విషయములో ప్రధాన నిందితుడైన సిపిఐ పార్టీ నేలకొండపల్లి మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ మరియు అతని అనుచరులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఈరోజు రాజ్ భవన్ లో గల గవర్నర్ కార్యాలయంలో సిడి పెన్ డ్రైవ్‌లతో కూడిన వినతి పత్రాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు సమర్పించడం జరిగినది. కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు కన్వీనర్ గుంతేటి వీరభద్రం కో కన్వీనర్ బద్రు నాయక్ షేక్ అబ్దుల్ రహమాన్ పెరుగు వెంకటరమణ యాదవ్ పద్మాచారి ఆర్పిఐ పార్టీ ఖమ్మం నల్గొండ జిల్లాల ఇంచార్జ్ నకరికంటి సంజీవరావు మాల మహానాడు నాయకులు దాసరి శ్రీనివాస్ గుండెపోగు అఖిల్ విశ్రాంత ఆఫీసర్ ఫిరంగి రామదాసు ,మహిళా నాయకులు శ్రీమతి ఉపేంద్ర నాయక్ ,శ్రీమతి రమ్య ,షేక్ మస్తాన్, దొడ్డ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి గూటికి విజయబాయి

- రోజురోజుకి బలపడుతున్న శీనన్న వర్గం
- వైరా నుంచి అభ్యర్థిగా విజయబాయి పోటీలో ఉంటుంది
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- శీనన్నతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం : విజయబాయి





(ఖమ్మం-కెరటం న్యూస్):

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రోజురోజుకి పొంగులేటి శీనన్న వర్గం బలపడుతుంది. తాజాగా వారం రోజుల క్రితం సీపీఐ పార్టీ పదవులకు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన వైరా నియోజకవర్గానికి చెందిన విజయబాయి పొంగులేటి గూటికి చేరింది. ఖమ్మంలోని శీనన్న క్యాంపు కార్యాలయంలో ఆమె అనుచర వర్గంతో ఆదివారం పొంగులేటి తీర్థం పుచ్చుకుంది. దీంతో మాజీ ఎంపీ వర్గం ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మరింత బలపడినట్లయింది. చేరిక అనంతరం జరిగిన మీడియా సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రవేశించింది మొదలు తనకు వైరా నియోజకవర్గంతో అవినాభావ సంబంధం ఉందని విజయబాయి చేరికతో ఆ అనుబంధం మరింత బలపడిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ వర్గ అభ్యర్థిగా విజయబాయి పోటీలో ఉంటుందని తెలిపారు. వామపక్ష భావజాలం కలిగిన సీనియర్ నేత ధర్మన్న కుమార్తె తమ వర్గంలోకి రావడం హర్షించదగిన పరిణామన్నారు. వైరాలో తమకున్న బలమైన క్యాడర్ ద్వారా విజయబాయిని గెలిపించుకుంటామన్నారు. అనంతరం విజయబాయి మాట్లాడుతూ శీనన్నతో కలిసి పనిచేసే అవకాశం రావడం నిజంగా తన అదృష్టమని పేర్కొన్నారు. ఇరవై రోజుల క్రితం శీనన్నను కలిసినప్పుడే ఎంత త్వరగా ఆయన గూటికి చేరాలని ఆరాట పడినట్లు తెలిపారు. తనపై నమ్మకముంచి తన వర్గ అభ్యర్థిగా వైరాలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్న పొంగులేటికి రుణపడి ఉంటానన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య తదితరులు ఉన్నారు.

### వైరా నియోజకవర్గంలో పర్యటన..

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొణిజర్లలో బోడపోతుల బాబు మనుమని అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వైరాలోని శాంతినగర్ లో పమ్మి ముత్యాలు మనుమరాలు-మనుమడు ఓణీల-పంచెకట్టు వేడుకలో పాల్గొన్నారు. ఏన్కూరులోని హిమాంనగర్లో జరిగిన సహన్విత రాథోడ్ అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని దీవించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. జూలూరుపాడు మండలంలోనూ పొంగులేటి పర్యటించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, విజయబాయి, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, లేళ్ల వెంకటరెడ్డి, గుమ్మా రోశయ్య, రాయల పుల్లయ్య, ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, సర్పంచ్ లు పరికపల్లి శ్రీను, రంగు సత్యనారాయణ, సిలవమ్మ, కన్నెగంటి రావు, కొనకంచి మోషే, గడల నరేందర్ నాయుడు, తుమ్మలపల్లి శ్రీను, మోరంపుడి ప్రసాద్, చల్లగుండ్ల సురేష్, తేజావత్ మదన్, ధార రాజశేఖర్, మిట్టపల్లి నాగి, శేఖర్, సురభి వెంకటప్పయ్య, షేక్ జాన్ పా షా, ఊటుకూరి రంజిత్, ధరావత్ రాంబాబు, ఇటికల మురళి, డేవిడ్, గిద్దగిరి సత్యనారాయణ, ఇమ్మడి తిరుపతి రావు, సర్పంచ్లు అజ్మీరా నరేష్, స్రవంతి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమోతు శివకుమార్, ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాదరావు ఉన్నారు.

### ఖమ్మం నగరంలో పర్యటన..

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా బురహాన్ పురంలో జరిగిన దుద్దుకూరి వెంకటేశ్వర్ల నూతన గృహప్రవేశ వేడుకలో, కృష్ణ గెస్ట్ హౌస్ దగ్గర ప్రవీణ్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మలీదు జగన్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, తాళ్లూరి రాము, మియాభాయ్, అల్లీపురం నాగేశ్వరరావు, తోట ప్రసాద్, కొంగర జ్యోతిర్మయి, బోడా శ్రావణ్, యువనేత గోపి, మొగిలిచర్ల సైదులు, బాణాల ఆదిత్య ఉన్నారు.

### నేడు అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం

అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 6న సోమవారం దమ్మపేట మండలంలోని నెమలిపేట మైదానంలో జరగనుంది. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమ్మేళనానికి అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్ రెడ్డి కోరారు.



### మృతులకు ఎంపీ పొంగులేటి నివాళ్లు

ఇల్లందు/కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన లగడపాటి రమేష్ తండ్రి చనిపోగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం నివాళ్లర్పించారు. అదేవిధంగా ఇల్లందు నియోజకవర్గం కొయ్యగూడెంకు చెందిన కోరం సురేందర్ తల్లి చనిపోగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు కూడా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళ్లర్పించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, వూకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి తదితరులు ఉన్నారు.

### కొత్తగూడెం నియోజకవర్గంలో పర్యటన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ప్రశాంతినగర్ లో పోతురాజు, ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో, పాల్వంచలోని దమ్మపేట సెంటర్లో అయ్యప్ప దేవాలయంలో జరిగిన విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో, పాల్వంచ సుగుణ గార్డెన్స్లో జరిగిన ఓ వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. చంచుపల్లిలోని పెనుగడపలో బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట వూకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి, తుళ్లూరి బ్రహ్మయ్య, నాగేందర్ త్రివేది, కొత్వాల శ్రీను, మైనారిటీ నాయకులు గౌస్ భాయ్, చీకటి కార్తీక్, జానకీరెడ్డి, కాల్వ భాస్కర్, ఇజ్జగాని రవిగౌడ్, శివా రెడ్డి, చింతా నాగరాజు, చారి, బి. శ్రీను, సత్యనారాయణ రెడ్డి, ఆయూబ్ ఖాన్, దుర్గారాశి సతీష్, ఎం.వి. రెడ్డి, రాము, ఆడపా నవీన్, నిరంజన్ రెడ్డి, పండు, ఘంటసాల దుర్గారావు, రావుల చిన్న, రాము, రమేష్, రవి తదితరులు ఉన్నారు.

---

# అర్హులందరికీ ఇండ్ల స్థలాలు అందజేస్తాం

- అందుకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని అధికారులకు ఆదేశాలు
- టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) యూనియన్ పాలేరు డివిజన్ నాయకుల విజ్ఞప్తి మేరకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

(కూసుమంచి-కెరటం న్యూస్) :

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తొందరలోనే ఇండ్ల స్థలాలు అందజేస్తామని అందుకు అవసరమ్కెన భూమిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) పాలేరు డివిజన్ కమిటీకి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) యూనియన్ పాలేరు డివిజన్ కార్యవర్గం ఎమ్మెల్యే ని కలిసారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కి వివరించి వినతిపత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ పరిదిలో అనేక సంవత్సరాలుగా వివిద పత్రికలు, టీవీ చానల్స్‌లలో రిపోర్టర్స్‌గా పనిచేయుచున్నామని. కానీ నేటికి అనేక ఆర్థిక ఇబ్బందులతో పాటు సరైన గూడు సౌకర్యం కూడా లేదని కావున పాలేరు నియోజవర్గం పరిదిలో పనిచేస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇండ్ల స్థలాలు మరియు ఇండ్లు మంజూరు చేయాలని, అందరికీ ఒకే చోట స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలతో పాటు దళిత బందు పథకంను దళిత జర్నలిస్టులకు వర్తింపజేయాలని, నియోజవర్గ పరిదిలో గల కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో నేటికి ప్రెస్ క్లబ్ లు లేవని వాటి కోసం స్థలం తో పాటు బిల్డింగ్ నిర్మాణం కోసం అవసరమైన నిధులను కెటాయించాలని కోరారు. యూనియన్ నాయకుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని, వైద్యం కోసం ప్రయి వేటు హాస్పిటల్ ను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ, యూనియన్ డివిజన్ అధ్యక్షుడు యన్. డి. కర్ణ కార్యదర్శి నంద్యాల ఉపేందర్,టెమ్జూ అధ్యక్షులు వనం అచ్యుతరామా రావు, నాయకులు శ్రీనివాస రెడ్డి, హనుమంత రెడ్డి సత్యం, సుందర్, రాము, వెంకటరెడ్డి వేణు,నున్నా లక్ష్మణ్,రాజు, ముక్కంటి శివాజీ, నారాయణ ఉన్నారు.







# నేటి నుండి శ్రీ ముత్యాలమ్మ
# జాతర మహోత్సవాలు

- భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా పేరు
- తొమ్మిది రోజులపాటు జరిగే జాతరకు వేలాదిగా తరలి రానున్న భక్తజనం
- అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు..
- జాతరకు విస్తృత ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ..

(కెరటం న్యూస్-దుమ్ముగూడెం) :

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం గ్రామంలో కొలువై ఉన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవములు సోమవారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిపై భక్తులకు అత్యంత విశ్వాసం ప్రతి రెండేళ్లకోసారి ఈ గ్రామ దేవత అమ్మవారి జాతర ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు ఫిబ్రవరి ఆరో తేదీ నుండి 14వ తేదీ వరకు ఈ జాతర మహోత్సవములు జరగనుండగా ఈ జాతర మహోత్సవ ములకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కాక ఆంధ్ర ప్రదేశ్ పొరుగు రాష్ట్రమైన చత్తీస్గఢ్ ఒరిస్సా దేశంలో అనేక ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు జాతరకు హాజరవుతారు భక్తులను అలరించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంలోనూ భక్తులకు సౌకర్యాలు కల్పించడంలోనూ ఆలయ కమిటీలు జాతర జాతరకు వినూత్న పద్ధతులు అవలంబిస్తుండ డంతో జాతరకు వచ్చే భక్తుల సంఖ్య జాతర జాతరకు పెరుగుతూనే ఉంది ఈ జాతరలో భక్తులు పెళ్లి కాని వారు పెళ్లిళ్లు అవ్వాలని పెళ్లిళు అయినవారు సంతానం కలగాలని కష్టాల్లో ఉన్న కుటుంబాలు కష్టాలు తొలగాలని అన్ని విధాలా కలిసి రావాలని అమ్మవారిని కోరుతూ ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుంటారు.

## నవరాత్రుల జాతర ప్రారంభం ఇలా..

గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ప్రారంభం మొదటిరోజు సోమవారం గ్రామ పొలి మేరల్లో అఖండ జ్యోతిని వెలిగించి పొలిమేరలు కట్టే కార్యక్రమంతో జాతర ప్రారంభమవుతుంది తొమ్మిది రోజులపాటు ఆలయ సాంప్రదాయాలతో అత్యంత నియమ నిష్టలతో జాతర కార్యక్రమాలు పూజలు నిర్వహిస్తారు ఈ తొమ్మిది రోజులు జాతర మహోత్సవ కార్యక్రమంలో ప్రధానంగా



మూడవరోజు ఆరవ రోజు 9వ రోజు గ్రామంలో పురవీధులలో గరిగెలతో నేల తాళాలతో డప్పు వైద్యాలతో విద్యుత్ కాంతులతో ఊరేగింపు నిర్వహిస్తారు ఈ ఊరేగింపులో స్త్రీ వేషధారణలో ఉన్న పురుషులు గరిగెలు ఎత్తుకొని తిరగడం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది ఈ గరిగలు తిరగడాన్ని స్థానిక గ్రామస్తులు భక్తులు అత్యంత భక్తి విశ్వాసంతో చూస్తారు జాతర చివరి రోజు భక్తులు తాము మొక్కిన మొక్కులు చెల్లించుకుంటారు జాతర ముగింపు చివరి రోజు అయిన 14వ తేదీన ఆఖరి ఊరేగింపు కార్యక్రమం అత్యంత ఆకర్షణగా నిలుస్తుంది ఆరోజు విచిత్ర వేషధారాలలో డప్పు వాద్యాలు ప్రత్యేక బాణాసంచా ప్రత్యేక లైటింగ్ తో కోలాహలంగా ఊరేగింపు జరుగుతుంది.

## తొమ్మిది రోజులపాటు భక్తులను అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తొమ్మిది రోజులపాటు జరగనున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవంలో ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించనున్నాయి పాత కాలంలో సహజంగా జాతరలు పండగలు అంటే హరికథలు బుర్రకథలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆనాటి పరిస్థితులు కనుగుణంగా నిర్వహించేవారు ప్రస్తుత మారినా కాలానికి అనుగుణంగా ఆలయ కమిటీ అప్డేటెడ్ కార్యక్రమాల్ని ఏర్పాటు చేసింది జాతర ప్రారంభం మొదటి రోజు సోమవారం గుడ్ విల్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేయగా రెండో రోజు ఏడవ తేదీ కార్యక్రమంలో భాగంగా బాలనాగమ్మ వెరైటీ బుర్రకథ మూడవరోజు 8వ తేదీ రాగనేత్ర ఆర్కెస్ట్రా అందుల సినీ సంగీత విభావరి ,9వ తేదీ సినీ డాన్స్ హంగామా సినీ డూప్స్ కార్యక్రమం ఏర్పాటు చేయగా పదవ తేదీన సతీష్ సినీ ఆర్కెస్ట్రా 11వ తేదీన ప్రేమ్ కుమార్ ఆర్ట్స్ టీవీ ఆర్టిస్ట్ 12వ తేదీన బాలు రైడర్స్ డాన్స్ హంగామా కార్యక్రమాన్ని 13వ తేదీ రేలా రేలా సినీ ఫోక్ సాంగ్స్ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## జాతర తొమ్మిది రోజులపాటు బంధుమిత్రులు దుమ్ముగూడెంలోనే..

సహజంగా కొత్త అల్లుళ్లు బంధువులు మిత్రులు సంవత్సరంలో వచ్చే పండగలకు ముఖ్యంగా సంక్రాంతి దసరా ఉగాది తదితర ప్రధాన పండుగలకు పుట్టింటికి అత్తారింటికి వస్తుంటారు దీనికి భిన్నంగా దుమ్ముగూడెం గ్రామంలో రెండు సంవత్సరములకు ఒకసారి జరిగే శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర వేదికగా కొత్త అల్లుళ్లు కూతుర్లు ఇతర ప్రాంతాల్లో పెళ్లి చేసుకున్న ఈ గ్రామ ఆడపడుచులు ఉద్యోగాలు వ్యాపారాలు ఇతర అనేక కారణాలతో ఇతర ప్రాంతాలలో నివాసముంటున్న దుమ్ముగూడెం పరిసర ప్రాంత వాసులు సొంత గ్రామానికి సొంత ఇళ్లకు చేరుతారు దీంతో దుమ్ముగూడెం పరిసర గ్రామాలలో ఈ ఇంటి తలుపు తట్టిన బంధువులు మిత్రులతో కలకలలాడుతూ కిటకిటలాడుతూ దర్శనమిస్తుంటాయి ఈ జాతర సందర్బంగా దుమ్ముగూడెం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో గతంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళనాలు జరుపుకుంటూ ఒకళ్ళను ఒకరు కలుసు కుంటూ యోగక్షేమాలు తెలుసుకుంటూ ఈ జాతర 9 రోజులు సరదా సరదాగా గడిచిపోతుంది.

## మతసామరస్యానికి వేదికగా ముత్యాలమ్మ జాతర..

జాతరలన్నా పండుగలు అన్న సహజంగా నేటి సమాజంలో మనం చూస్తున్నది ఆ కులానికి సంబంధించినదో ఆ మతానికి సంబంధించినది గా చూస్తుంటాం దానికి తగ్గట్టుగానే ఆయా మతాల వారే ఆ పండగలకు ప్రాధాన్యతీస్తూ ఆ పండుగలను జరుపుకుంటారు కానీ దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ వారి జాతర మతసామరస్యానికి కూడా వేదికగా నిలుస్తుంది ఈ గ్రామంలో అనేక కులాలవాలు అనేక మతాలవారు నివాసం ఉంటున్నారు అయినప్పటికీ జాతర నిర్వహణలో ఏర్పాట్లలో నిర్ణయాలలో సేవలు అందించడంలో ఇక్కడ కులమతాలకు అతీతంగానే అందరూ ఐక్యంగా కలిసి మా గ్రామ దేవత ఈ జాతరకు ఈ దేవత వద్దకు వచ్చేవాళ్ళు మాకు అందరూ అతిధులే వారికి తగిన ఏర్పాట్లు సౌకర్యాలు కల్పించి పంపించడమే మా కర్తవ్యం అందుకోసం మా కులాలు ఏవైనా మా మతాలు ఏవైనా కలిసే పని చేస్తాం జాతరను విజయవంతం చేస్తాం అంటూ చిన్న పెద్ద కులాలు తేడా లేకుండా మతాలు తేడా లేకుండా అందరూ ఐక్యంగా జాతర కార్యక్రమంలో నిమగ్నమై పని చేస్తారు మతాలకు కులాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసే దుమ్ముగూడెం ప్రజలు పాల్గొన్నారు.

## మునుపెన్నడూ లేని విధంగా ఏర్పాట్లు: చుక్కా గణేష్ రెడ్డి(ఆలయ కమిటీ చైర్మన్)

ఫిబ్రవరి 6వ తేదీ సోమవారం నుండి ప్రారంభం కానున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవములకు గతంలో ఎన్నడూ లేనివిధంగా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డి తెలిపారు పూర్వీకులు నెలకొల్పిన గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర కార్యక్రమాలను అత్యంత నియమనిష్ఠలతో నిర్వహిస్తున్నట్లు దీనికిగాను అనేక స్థాయిలలో కమిటీలు వేసి పనులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరణ పూర్తి చేయగా ఆలయ పరిసర ప్రాంతాలలో చలువ పందిళ్ళు ఏర్పాటు చేసినట్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు స్టేజి ఏర్పాటు చేసినట్లు జాతర తొమ్మిది రోజులపాటు అమ్మవారిని దర్శించే భక్తులకు ఉచిత భోజన సౌకర్యాన్ని నిర్వహించడానికి ప్రత్యేకంగా సమయానాలు ఏర్పాటు చేసి అంతా సిద్ధం చేసినట్లు తెలిపారు జాతరకు సంబంధించి ఇప్పటికే ప్రచార రధాలను ఏర్పాటు చేసి స్థానికంగా ఇతర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి భక్తులను దాతలను ప్రత్యక్షంగా కలిసి నగదు వస్తూ రూపేనా వారు ఇచ్చే విరాళాలను తీసుకొని వాటితోనే జాతర నిర్వహణ చేపడుతున్నట్లు భక్తులు ఇచ్చిన బియ్యం పప్పు ఉప్పులతో ఉచిత భోజన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు సుదురా ప్రాంతం దూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులు భద్రాచలం చేరుకుంటే అక్కడనుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం తర్వాత సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని వాటి ద్వారా చేరుకోవాలని తెలిపారు జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అల్లర్లు తోపులాట్లు చోటు చేసుకోకుండా దుమ్ముగూడెం పోలీసు వారు సహకారంతో తగిన భద్రతా ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు.

